క్లుప్తంగా

రేపు వాహనాల వేలం

గూడూరు : మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈ నెల 11న పలు కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలకు వేలం జరుగుతుందని సీఐ ఎస్.భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో ఒకటి అశోక లేలండ్ గూడ్స్ క్యారియర్, కారు, 2 తవేరాలు, 2 ఆటోలు, ద్విచక్రవాహనాలు ఎక్సైజ్ శాఖ అధికారుల తనిఖీలో నల్ల బెల్లం, నాటుసారా రవాణా కేసుల్లో పట్టుబడ్డాయని తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందుగా వాహనాలను చూసు కోవాలన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బయ్యారం : మండలంలోని సింగారం పంచాయతీలో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న పలు రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం వైస్ ఎంపీపీ తాతా గణేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ సహకారంతో విడుదలైన డీఎంఎఫ్‌టీ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటి, ఎంపీటీసీ ఉపేంద్ర, ఉపసర్పంచ్ రజిత, జిల్లా ఆత్మకమిటీ సభ్యులు తులస్యనాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.

పేదల కల నిజం చేస్తున్న సీఎం కేసీఆర్

కురవి: పేదల సొంతింటి కలను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకుడు బజ్జూరి పిచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అయ్యగారిపల్లిలో ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇళ్ల స్లాబ్ పనులను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, గార్లపాటి భరద్వాజ్‌రెడ్డి, దుబాకుల వెంకన్న, వడ్లకొండ శరత్, రాములు పాల్గొన్నారు.

ధాన్యం పోయొద్దు



నెల్లికుదురు : ఈ ఖాళీ స్థలంలో వరి ధాన్యం పొయ్యరాదని స్థలం యజమాని, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ దేశబోయిన శ్రీశైలం ఆదివారం ఫ్లెక్సీ ఏర్పాటు చేశాడు. మండలంలోని మునిగలవీడు శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ప్రతి సంవత్సరం ధాన్యం కొనుగోలు చేసేందుకు ఈ ఖాళీ స్థలంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ఈ ఖాళీ స్థలంలో బోర్డు ఏర్పాటు చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రానికి అధికారులు స్థలం ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

గూడూరు : ప్రభుత్వం ఐకేపీ వీఓలు, వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఓఏలు డిమాండ్ చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం మండల ఐకేపీలో పనిచేస్తున్న వకోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సర్పంచ్ ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం అందించారు. మండల వీఓఏలు భారతి, శ్రీలత, పురుషోత్తం, మల్లేష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



కొత్తగూడ: ఇటీవల తేనెటీగల దాడిలో మృతి చెందిన ఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన కొన్‌రెడ్డి సంజీవ(55) కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు పార్టీ గ్రామ కమిటీ నాయకులు చందాలు వేసుకుని రూ.12వేలు వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో ముసుగు వెంకన్న, కారోజు రమేష్, జెలెందర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లికి చెందిన జి.వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మృతురాలి కుటుంబానికి 2005-06 ఎస్సెస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు 50 కిలోల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, అశోక్, అనిల్, రణధీర్, కార్తీక్, అశోక్, యాకయ్య, అశోక్ పాల్గొన్నారు. కేసమద్రం విలేజ్‌లో జమాండ్ల కుమారస్వామి ఇటీవల మృతి చెందగా, మృతుడి కుటుంబానికి సర్పంచ్ ప్రభాకర్ 50 కిలోల బియ్యం, జీపీ చెక్‌పవర్ సభ్యుడు రడం శ్రీనివాస్ 25 కిలోల బియ్యం, వార్డుసభ్యుడు సురేష్ 25 కిలోలు అందజేశారు.

రణదివెకు నివాళి

కేసముద్రం: మండల కేంద్రంలో కార్మిక ఉద్యమనేత, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివె వర్ధంతిని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రణదివె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఏసుక్రీస్తు పునరుత్థానం..లోకులకు మేలు

- లోకానికి వెలుగులు ప్రసాదించిన ప్రభువు
- భక్తి శ్రద్ధలతో 'ఈస్టర్' వేడుకలు

మహబూబాబాద్ రూరల్: ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన (క్రీస్తు మళ్లీ బ్రతికి రావడం) రోజును పురస్కరించుకుని క్రైస్తవులు 'ఈస్టర్' వేడుకలను మానుకోట జిల్లాలో ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని ఫాతిమమాత దేవాలయంలో శనివారం రాత్రి 11.30 గంటల నుంచి ఆదివారం తెల్లవారుజామున 3 గంటల వరకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాతిమమాత దేవాలయ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ సైమన్‌రెడ్డి ఆధ్వర్యంలో 'పాస్కా ఒత్తి' వెలిగించి, కొవ్వొత్తులతో భక్తులు క్రీస్తుకు స్వాగతం పలుకుతూ భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు ఈ లోకంలో అనేక శ్రమలు అనుభవించి, ఏ పాపం చేయనప్పటికీ సిలువపై మరణించి మూడో రోజైన ఆదివారం తిరిగి పునరుత్థానమై ఈ లోకానికి వెలుగుగా వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఫాతిమా హైస్కూల్ హెచ్ఎం సిస్టర్ నిర్మలజ్యోతి, క్యాథలిక్ భక్తులు పాల్గొన్నారు. పరిశుద్ధపౌలు దేవాలయం (సీఎస్ఐ) చర్చిలో జరిగిన ఈస్టర్ వేడుకల్లో చర్చి పాస్ట్రేట్ చైర్మన్ రెవరెండ్ ఫాదర్ జీజే కాంతారావు ఈస్టర్ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో పాస్ట్రేట్ సెక్రెటరీ పీజే వివేకానంద, కోశాధికారి సల్వాది జార్జీ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని బిలీవర్స్ చర్చిలో క్రీస్తు ఆరాధనోత్సవం ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తును స్తుతిస్తూ భక్తిగేయాలు ఆలపించి, ప్రార్థనలు చేశారు. యేసు క్రీస్తు ప్రభువు మళ్లీ జీవించి రావడం ఆనందమయ సందర్భమని, పాపులను రక్షించేందుకు ఆయన తిరిగి భూమిపైకి వచ్చారన్నారు. శిలువలో లోకమానవాళి కోసం ప్రాణం పెట్టిన యేసుక్రీస్తు దేవునిగా మూడవనాడు మరణాన్ని గెలిచి పునరుత్థానుడు అయ్యాడని తెలిపారు. చర్చి ఫాదర్ రెవరెండ్ ప్రేమానందం భక్తులకు చల్లని పానీయాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టెల్లా మేరీగ్రేసీ, ఎన్ఆర్ఐ కెనత్‌హాగెన్, క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు. ఏసుశక్తి సహవాస చర్చి లో భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ లివింగ్‌వాటర్, ఎం.షీబారాణి, హని శ్రీలత, క్రీస్తు ఆరాధకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ఎల్షద్దాయ్ చర్చి లో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సీమోను, జయశ్రీ, రూతమ్మ, ఉదయశ్రీ, అభిషేక్, నవ్యశ్రీ, మత్తయి, నేహెమ్యా, రాకేష్, పాల్గొన్నారు.

కేసముద్రం: కేసముద్రం విలేజ్ ఎన్టీఆర్ నగర్‌లోని ఆగాపే ఫుల్ గాస్పల్ చర్చిలో ఈస్టర్ వేడుకలను ఆదివారంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ పిల్లి కుమారస్వామి మాట్లాడుతూ యేసుక్రీస్తు మరణాన్ని గెలిచి తిరిగి లేచినందువలన, మానవాళి పాపముల నుండి వారిని విడిపించే రక్షకుడిగా ఉన్నాడన్నారు. కార్యక్రమంలో పిల్లి ముత్తయ్య, మధుపాల్, రాములు, బనిషెట్టి వెంకటేష్, చేతి సతీష్, నర్సింహరెడ్డి, యాకయ్య, ప్రశాంత్, అంజయ్య, సంతోష్, సరిత పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక ఎపిఫనీ, ఆర్‌సీఎం చర్చిల్లో ఈస్టర్ వేడుకలు ఆదివారం జరిగాయి. ఎపిఫనీ చర్చిలో అధ్యక్ష మండల పీఠాధిపతి రెవ.కోడిరెక్క పద్మారావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కురవి : మండలంలోని ఉప్పరిగూడెంలోని ఏసుకృపా మందిరంలో పునరుత్థాన వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్ వంగజాన్‌మార్క్, రూతు, షారోన్, షైని, పాల్, యో హోను, భర్నభ, వీరన్న, డేవిడ్, కొర్నెలి పాల్గొన్నారు.



డోర్నకల్ : వేడుకల్లో పాల్గొన్న బిషప్ పద్మారావు



మహబూబాబాద్ రూరల్ : చర్చిలో పాల్గొన్న క్రీస్తు ఆరాధకులు



కేసముద్రం: మాట్లాడుతున్న పాస్టర్ కుమారస్వామి

నెల్లుట్ల సర్పంచ్‌కు సన్మానం

పెద్దవంగర: జాతీయ స్థాయిలో తాగునీరు సమృద్ధిగా ఉన్న పంచాయతీ విభాగంలో పురస్కారానికి ఎంపికైన మండలంలోని నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్‌రెడ్డిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సత్కరించారు. ఆదివారం మండలంలోని వడ్డెకొత్తపల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ హాజరై మంత్రి దయాకర్‌రావును మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. మంత్రి సర్పంచ్ దంపతులతో పాటు జీపీ కార్యదర్శి రొడ్ల శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అత్యధిక పురస్కారాలు తెలంగాణకే వరించాయని తెలిపారు. ఈ నెల 17న ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు.



సర్పంచ్‌ను సన్మానిస్తున్న మంత్రి దయాకర్‌రావు

శివకుమార్‌ను అభినందించిన రేవంత్ రెడ్డి



శివకుమార్ కు ట్యాబ్ అందజేస్తున్న మాణిక్ రావు థాక్రే, రేవంత్ రెడ్డి

మహబూబాబాద్ రూరల్ : టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్ ను టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్ రావు థాక్రే, సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్, కోఆర్డినేటర్లు పెట్టం నవీన్, పవన్ నేరెళ్ళ తదితరులు అభినందించారు. హైదరాబాద్ గాంధీభవన్ లో ఆదివారం మన్నె సతీష్ అధ్యక్షతన సోషల్ మీడియా సమీక్షా సమావేశంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు సోషల్ మీడియా వేదికగా ఏవిధంగా పనిచేస్తున్నారనే వివరాలను రేవంత్ రెడ్డి, మాణిక్ రావు థాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, నదీమ్ జావేద్, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మీడియా ఇన్‌చార్జ్ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రాంమోహన్ రెడ్డి తదితరులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వేదికగా ట్విట్టర్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్ట్రాగామ్ లో గ్రామ స్థాయి వరకు సమాచారం చేరే విధంగా ఎలా పనిచేస్తున్నారో తెలుసుకొని భవిష్యత్తులో గ్రామస్థాయి బూత్ వరకు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, విష్ణువర్ధన్ రెడ్డి, వంశీ కృష్ణ, మహేష్ బాబు, హేమంత్ చారి, సర్వర్ బారమేష్, పరమేష్, నాగేంద్ర, చంటి, నాగరాజు, అనుదీప్, మహేష్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమం

డోర్నకల్: స్థానిక రైల్వే జంక్షన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించనున్నట్లు రైల్వే సమస్యల సాధన సమితి తెలిపింది. స్థానిక అశోక్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ రైల్వే జంక్షన్ నిర్లక్ష్యానికి గురికావడంతో వసతులతో పాటు రైళ్ల హాల్టింగ్, రైళ్ల రద్దుతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. డోర్నకల్ నుంచి నిత్యం వేలాది మంది ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హైద్రాబాద్, కొత్తగూడెం, విజయవాడ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. రద్దయిన రైళ్లు, హాల్టింగ్ పునరద్ధరణ, స్టేషన్‌లో వసతుల కల్పన కోసం నిర్వహించే ఉద్యమం కోసం రైల్వే సమస్యల సాధన సమితి నుంచి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వర్తక సంఘం అధ్యక్షులు కాలా మహేందర్ జైన్, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, డీఆర్‌యూసీసీ సభ్యులు ఖాదర్, కాంగ్రెస్ నాయకులు ఎల్లావుల హరికృష్ణ, ప్రవీణ్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం నాయకులు రాంబాబు, వెంకటేశ్వర్లు, మనోహర్, దేవా, నవసమాజ నిర్మాణం ప్రతినిధి కుందోజు లవన్, బీఎస్పీ నాయకులు ఉపేందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమితి ప్రతినిధులు

బీమా చెక్కులు అందజేత

తొర్రూరు రూరల్: బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్తలకు పార్టీ అందించే ప్రమాద బీమా భరోసాగా నిలుస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గుడిబండ తండా పంచాయతీ పరిధిలోని జామ్లా తండాకు చెందిన భూక్య స్వామి, కాంతమ్మ దంపతులు గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ నుంచి మంజూరైన రూ.4 లక్షల ప్రమాద బీమా చెక్కును పార్టీ నాయకులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు లకావత్ శోభన, ఎంపీటీసీ కుంభం సుకన్య, నాయకులు యాకూబ్, యాకయ్య, అంకూస్, ప్రమోద్, యాకూబ్, ఉపాకర్‌రెడ్డి, రాము, శ్రీను పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహబూబాబాద్ రూరల్ : మహిళలు ఆర్థికంగా ఎదిగి వారి కుటుంబాలకు బాసటగా నిలువాలని జెడ్పీ కో–ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు ఇక్బాల్ అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బీసీ కాలనీలోని మదర్సా ఇస్లామియా మిన్హాజుల్‌ఉలూంలో ఆదివారం వితంతువులకు కుట్టుమిషన్లు, తోపుడు బండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మదర్సా నిర్వాహకులు రషీదీ ఆధ్వర్యంలో పేదలకు సేవచేయాలని కోరగా జనాబ్ అల్ హజ్ మహ్మద్ ఉస్మాన్ అహ్మద్ 30 కుట్టుమిషన్లు, 2 తోపుడు బండ్లను పంపించారన్నారు. కార్యక్రమంలో మదర్సా నిర్వాహకులు మౌలానా అబ్దుల్ లతీఫ్ రషీదీ, మౌలానా ముఫ్తీ ఆలంగీర్, ఎండీ.ఇమ్రాన్, యూసుఫ్ మేస్త్రి, రహీం, ఇబ్రహీం , గౌస్ పాషా, వాజిద్, ఎస్.కే.ఇమ్రాన్,పాల్గొన్నారు.



కుట్టుమిషన్లు అందజేస్తున్న రషీదీ, మహబూబ్ పాషా

బాధితుల కుటుంబాలకు ఎమ్మెల్యేల పరామర్శ



గార్ల : కిషన్‌లాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ



మహబూబాబాద్ రూరల్ : బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన సర్వే విభాగం డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ బానోత్ కిషన్‌లాల్ కుటుంబాన్ని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరామర్శించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పి.రాధాకృష్ణ, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సర్పంచ్ గంగావత్ కుంతి, కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, లింగాల ఉమేష్, డి లచ్చు ఉన్నారు. అనంతరం మండలంలోని మద్దివంచకు చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మల్లం నరేష్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ వెళ్లి నరేష్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ బానోత్ రవి సంవత్సరీక కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదివారం హాజరై రవి చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థికసాయాన్ని అందించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, బానోత్ శంకర్ మేస్త్రి, ఏఎంసీ డైరెక్టర్ కత్తుల ఎలెందర్, ఉన్నారు.

బంధాల విలువ తెలిపిన 'బలగం'

తొర్రూరు రూరల్ : బంధాల విలువ తెలిపేలా 'బలగం' సినిమా ఉందని ఈ చిత్రాన్ని ఊరి కూడళ్లలో ప్రదర్శించడం అభినందనీయమని ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని మాటేడు, కంఠాయపాలెం, గుర్తూరు గ్రామాల్లో చిత్రాన్ని ప్రదర్శించారు. మాటేడులో చిత్ర ప్రదర్శనను ప్రారంభించిన ఎస్సై స్థానికులతో కలిసి సినిమా చూసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినిమాలను ప్రొజెక్టర్ల ద్వారా ఊరి కూడళ్లలో బహిరంగంగా ప్రదర్శించడం 30 ఏళ్ల కిందటి ముచ్చట అని అన్నారు. కొన్నేళ్ల తర్వాత బలగం సినిమాను పల్లెల్లో తెరపై ప్రదర్శించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచులు వల్లపు శోభ, శ్రీపాల్‌రెడ్డి, మోత్కూరి రవీంద్రాచారి, ఎంపీటీసీలు పల్లె దేవమ్మ, మేరుగు మాధవి, దీకొండ కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్ : మాటేడులో బలగం చిత్రాన్ని తిలకిస్తున్న ఎస్సై సతీష్, గ్రామస్తులు

గార్ల: మనుషుల మధ్య చెదిరిపోతున్న అనుబంధాలు, ఆప్యాయతల గురించి చెప్పడమే కాకుండా, పాత రోజుల్ని గుర్తుకు తెస్తున్న బలగం సినిమాను మండలంలోని పినిరెడ్డిగూడెంలో రెడ్‌స్టార్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి ప్రదర్శించారు. సినిమాను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.

హైదరాబాద్‌కు తరలిన వామపక్షాల శ్రేణులు

కురవి : హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ మైదానంలో సీపీఐ, సీపీఎం పార్టీల సంయుక్త సమావేశానికి మండలం నుంచి ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో ఆదివారం తరలివెళ్లారు. సీపీఐ నుంచి జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, పోగుల శ్రీనివాస్, కర్నం రాజన్న, కన్నె వెంకన్న, తురక రమేష్, బుర్ర సమ్మయ్య, కలగూర నాగరాజు, సీపీఎం నుంచి ఎం.కోటయ్య, సయ్యద్ ఖాజా, మాలోత్ కిషన్‌నాయక్, నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, గంధసిరి జ్యోతిబసు, తదితరులు తరలివెళ్లారు.

నెహ్రూసెంటర్ : హైద్రాబాద్ నగరంలో నిర్వహించిన సీపీఐ, సీపీఎం ఉమ్మడి సమావేశానికి జిల్లా కేంద్రం నుంచి సీపీఐ శ్రేణులు ఆదివారం తెల్లవారుజామున తరలివెళ్లారు. సభకు వెళ్లిన వారిలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు అజయ్‌సారథిరెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మీ, పాండురంగాచారి, వరిపెల్లి వెంకన్న తదితరులు ఉన్నారు.



హైదరాబాద్‌కు వెళ్తున్న సీపీఐ నాయకులు

పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

గార్ల : పాకాల ఏటిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీఏటా వర్షాకాలంలో 3 నెలల పాటు పైగ్రామాల ప్రజలు నిత్యావసరాలు తీర్చుకునేందుకు కూతవేటు దూరంలో ఉన్న మండల కేంద్రమైన గార్లకు రావాలంటే పాకాల ఏరు చెక్‌డ్యాం పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాలేక, పక్క మండలాలైన డోర్నకల్, బయ్యారంకు వ్యవప్రయాసాలకు ఓడ్చి ఆటోల ద్వార వెళ్తూ నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు విడుదలయ్యేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాగం లోకేష్, కుమారస్వామి పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక పనుల్లో తలదూర్చొద్దు



మహబూబాబాద్ రూరల్ : రౌడీషీటర్లుగా, వివిధ పోలీస్ కేసుల్లో పేర్లు నమోదై ఉన్నవారు చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో తలదూర్చవద్దని రూరల్ సీఐ బి.రమేష్ అన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, తండాల్లో కేసులు నమోదై, రౌడీషీటర్లుగా ఉన్నవారికి ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ప్రతిఒక్కరూ శాంతియుత వాతావరణంలో జీవిస్తూ, అసాంఘిక కార్యకలాపాల్లో తలదూర్చొద్దని సూచించారు.సమావేశంలో రూరల్ ఎస్సై బి.రాంచరణ్ పాల్గొన్నారు.

'కానూరి'కి ఘననివాళి

బయ్యారం: అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు కానూరి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆదివారం బయ్యారంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు రామగిరి భిక్షం మాట్లాడుతూ ప్రజలను తన ఆటా–పాట ద్వారా ప్రజాఉద్యమాల వైపు మల్లించిన కానూరి పాత్రను విప్లవోద్యమ ప్రస్థానంలో మరువలేమన్నారు. కార్యక్రమంలో నాయకులు తుడుం వీరభద్రం, కె.వీరభద్రం, వెంకన్న, మురళి, మహేష్, శేషు, విశ్వనాథం , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీఆర్ఎస్ సమ్మేళనానికి తరలిరావాలి



డోర్నకల్: మండలంలోని గొల్లచర్లలో సోమవారం జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. గ్రామంలో సాయి ఫంక్షన్ హాల్‌లో సమ్మేళనం కోసం చేసిన ఏర్పాట్లను ఆదివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మేళనానికి హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నున్నా రమణ, ఎంపీపీ బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



కేసముద్రం: స్థానిక బనిషెట్టి రైతు చికెన్ బజార్ వద్ద పీడీఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై తిరుపతి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పీడీఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బనిషెట్టి వెంకటేష్, విజయ, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్, సుందర్ వెంకన్న, తుంపిళ్ల వెంకన్న, పిల్లి కుమారస్వామి, శ్రీధర్, యాకన్న పాల్గొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని ఇల్లందు బైపాస్ రోడ్డులో శనివారం అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో ముగ్గురుపై కేసు నమోదైంది. బాధితుడు రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు షరీఫ్, శ్రీను, కార్తీక్‌లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని టౌన్ ఎస్సై విజయరాంకుమార్ ఆదివారం తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



డోర్నకల్: రంజాన్ పండుగను పురస్కరించుకుని వార్డు కౌన్సిలర్ పర్వీన్ సుల్తానా ఆధ్వర్యంలో పేద ముస్లింలకు దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బదర్‌పాషా జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పర్వీన్ సుల్తానా, సలీం, గౌస్, జంబు, హైమద్ తదితరుల ఆధ్వర్యంలో 120 మంది పేదలకు వస్త్రాలు, బియ్యం, సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లీం మత పెద్దలు ఎస్‌కె రజాలీ, సుల్తాన్, బషీర్, షబ్బీర్, అలీముద్దీన్, కరీముల్లా, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

సంకష్టహర చతుర్థి యజ్ఞం

మహబూబాబాద్ రూరల్ : సంకష్టహర చతుర్థి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీరామ ఆలయంలో ఆదివారం శ్రీలక్ష్మిగణపతి యజ్ఞం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎం వీ.కృష్ణప్రసాద్, బ్రహ్మశ్రీ గుడి రాధాకృష్ణమూర్తి, శ్రీవాస్తవ వేద మంత్రాలు జపిస్తూ భక్తులతో ఆహుతులు సమర్పించి యజ్ఞం చేశారు. కార్యక్రమంలో యండూరి లక్ష్మణరావు, గర్రెపల్లి శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అన్నపురపు శ్రీను(49) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. పెద్దకూతురు కావ్య తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించారు.

ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకే సీఎంఆర్ఎఫ్

మహబూబాబాద్: ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధుల కోసమే సీఎం రిలీఫ్‌ఫండ్ అని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం రూ.20.91లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్‌ను 58 మంది లబ్ధిదారులకు ఎంపీ చెక్కులను అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేదలకు అండ సీఎం రిలీఫ్ ఫండ్ అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, మహబూబ్‌పాషా, రామునాయక్, రాజు , ప్రవీణ్, ఎల్లయ్య, యుగేందర్, బానోత్ రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ మాలోత్ కవిత